www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 3 ఫిబ్రవరి 2023

5

పశ్చిమ గోదావరి



11న జాతీయ లోక్ అదాలత్

భీమవరం రూరల్ : ఈ నెల 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని భీమవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.సత్యా దేవి తెలిపారు. గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మీడియా ప్రభావం వల్లే 848 కేసులు పరిష్కరించగలిగామన్నారు. ప్రజలు లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలన్నారు. చిన్న చిన్న సమస్యలను తక్కువ సమయంలో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఉపయోగపడుతుందన్నారు. భీమవరం ఉన్న 5 కోర్టుల్లో దాదాపు 5,496 పెండింగ్ కేసుల్లో 1202 కేసులను రాజీ చేసే దిశగా గుర్తించినట్లు, లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించేందుకు 4 న్యాయ విజ్ఞాన సదస్సులు, పారా లీగల్ వాలంటీర్ల ద్వారా 10 గ్రామాలలో డోర్ టు డోర్ కార్యక్రమాలను 4 సార్లు పోలీస్ అధికారులతో సమావేశాలను, 2 ప్రెస్‌మీట్లు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి పాల్గొన్నారు.

బడ్జెట్‌పై నిరసనల వెల్లువ

ప్రజాశక్తి - పాలకోడేరు

కేంద్ర బడ్జెట్ వల్ల పేద, సామాన్య ప్రజలకు, రైతులకు ఒరిగింది శూన్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జెఎన్‌వి.గోపాలన్ గోపాలన్ విమర్శించారు. మొగల్లులో కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ బడ్జెట్‌లో ప్రత్యేక హోదా, రైల్వే జోన్, రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు, రాష్ట్ర లోటు బడ్జెట్, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, విభజన హామీల అమలు వంటివి కనీస ప్రస్తావన లేకపోవడం దుర్మార్గమన్నారు. వ్యవసాయరంగం సంక్షోభంలో ఉన్నప్పటికీ దాని అభివృద్ధికి, ప్రత్యేక నిధులు కేటాయించలేదన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు ఏమాత్రమూ పెంచకపోవడం అన్యాయమన్నారు. కార్పొరేట్లకు మాత్రం విపరీతమైన రాయితీలు ఇచ్చారన్నారు. ఆదాయానికి తగ్గట్టుగా పన్నులు వేయకుండా, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారాలు వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆకియ, పాల వెంకటస్వామి, పుత్తయ్య, వీరవల్లి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పాలకోడేరు మండలంలో..

పోలవరం వంటి అంశాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. 31 మంది వైసిపి ఎంపీలు ప్రత్యేక హోదాపై మాట్లాడకుండా వెన్నెక్కి తగ్గారన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈ బడ్జెట్‌పై సంతృప్తి వ్యక్తం చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్ట్, రైల్వే జోన్ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించి రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మజ్జి నాగేశ్వరరావు, కడలి నాగేశ్వరరావు, వంజరపు సూర్యనారాయణ, కంది గణపతి, చేబోలు ఆంజనేయులు, కట్ట రవి, జుత్తిగ లకుడు, శ్రీను పాల్గొన్నారు.



ఉండిలో...

ఆకివీడు: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశం లేకపోవడంపై సిపిఎం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు పెంకి అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బి.వి.వర్మ, నక్కా సత్యం, పేర్ల లక్ష్మీనారాయణ, శ్రీనివాసరాజు, కర్నేని రామకృష్ణ, అంగర కొండ పాల్గొన్నారు.

ఉండి: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్రఅన్యాయం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఉండి మెయిన్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధనికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేలా బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకే ఎరువుల రాయితీలపై కోత విధించారన్నారు. ఉపాధి హామీకి గత ఏడాది కంటే రూ.25 వేల కోట్లు తక్కువ కేటాయించారని తెలిపారు. బడ్జెట్‌లో ఎక్కడా కూడా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్,



ఆకివీడులో..

సొంత గ్రామంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆందోళన

ఉండి: సొంత గ్రామాల్లోనే తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని లబ్ధిదారులు గురువారం ఆందోళన చేపట్టారు. ఎన్ఆర్‌పి అగ్రహారం పాల శీతలీకరణ కేంద్రం ఆవరణలో మహిళలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు తొలుత గ్రామంలోని పాల శీతలీకరణ కేంద్రం వద్ద ఉన్న స్థలాలు కేటాయించి జియో ట్యాగ్ చేయించారన్నారు. కానీ తర్వాత కాలంలో కొంతమంది స్వార్థపూరిత నాయకులు, అధికారుల వల్ల పాలశీతలీకరణ కేంద్రంలోని స్థలాలను నిలుపుదల చేసి గ్రామానికి దూరంగా వెలివర్రు గ్రామ పరిధిలోని గరువులో స్థలాలు కేటాయించారని, అక్కడికి వెళ్లిపోవాలని అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ స్థలంలో కలెక్టర్ కార్యాలయం వస్తుందని, అధికారులు అబద్ధపు ప్రచారాలు చేశారని వారు తెలిపారు. ఇళ్ల స్థలాలు కేటాయించిన చోటు నుంచి మెయిన్ రోడ్డుకు రావాలంటే సుమారు మూడు కిలోమీటర్లు కాలి నడక రావాల్సి ఉంటుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా అగ్రహారంలోనే ఉంటున్నామని తమకు ప్రభుత్వ గుర్తింపు కార్డులన్నీ గ్రామాల్లోనే ఉండటంతో వేరే చోటుకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడతామని వారు వాపోయారు. అర్ధరాత్రి వేళ ఎవరైనా అనారోగ్యం పాలైతే ప్రథమ చికిత్స కేంద్రాలు కూడా దగ్గర్లో లేవని, అలాంటి చోటుకు మమ్మల్ని వెళ్లాలని బలవంతం చేయడం ఏంటని వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు తమకు కేటాయించిన స్థలాల్లో ఇంటి నిర్మాణాలు జరగకపోతే స్థలాలు వెనక్కి తీసుకుంటామని అధికారులు బెదిరిస్తున్నారని, మొదటిగా కేటాయించిన స్థలాల్లో ఇల్లు నిర్మించాలా, లేదా మార్పులు చేసిన తర్వాత కేటాయించిన స్థలాల్లో ఇల్లు నిర్మించాలా అనే అయోమయ పరిస్థితుల్లో ఉన్నామని లబ్ధిదారులు తెలిపారు. జియో ట్యాగ్ అయిన చోట ఇల్లు నిర్మిస్తేనే కేంద్ర ప్రభుత్వం అందించే సహాయం అందుతుందని చెప్పారని కానీ ఇప్పుడు వేరే చోట నిర్మిస్తే ఏ విధంగా తమకు కేంద్ర ప్రభుత్వం అందించే సహాయం అందుతుందన్నారు.

టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అప్పగించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మంతెన సీతారాం డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ అధ్యక్షతన సిపిఎం జిల్లా కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా నేటికీ టిట్కో ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్లను స్వాధీనం చేయడం లేదన్నారు. 90శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి మిగతా 10 శాతం ఇంటి నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. నేటికీ అద్దె ఇళ్లల్లోనే లబ్ధిదారులు అద్దెలు చెల్లిస్తూ కాలం గడుపుతున్నారన్నారు. ఒకవైపున అద్దెలు కడుతూ, మరోవైపున ఇళ్లకు తెచ్చిన రుణాలకు వడ్డీలు కడుతూ విపరీతమైన రుణభారం మోస్తున్నారన్నారు. మరోవైపున బ్యాంకులు, ప్రయివేటు రుణ సంస్థలు తెచ్చిన రుణాలు పూర్తిగా చెల్లించాలని లబ్ధిదారులను వేధిస్తున్నాయన్నారు. ఇటీవల కాలంలో ఈ వేధింపులు మరింత పెరగడం బాధాకరమన్నారు. ఇలాంటి వేధింపులకు పాల్పడకుండా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీటికి తోడు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగి బతుకుభారంగా మారిందన్నారు. కానీ ప్రభుత్వానికి,



మాట్లాడుతున్న సీతారాం

ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఇవేమీ కనపడటం లేదన్నారు. ఇటీవల లబ్ధిదారులకు అందించిన ఇళ్ల వద్ద కూడా మౌలిక సదుపాయాల కొరత విపరీతంగా ఉందన్నారు. సరైన తాగునీరు, డ్రెయినేజీ, విద్యుత్, రోడ్లు, అంగన్‌వాడీ, ఆసుపత్రి, నిత్యాసరాలు వంటివి అందుబాటులో లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. లబ్ధిదారులు టిట్కో ఇళ్లకు చెల్లించాల్సిన మొత్తాల్ని దఫదఫాలుగా చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.

సమస్యలకు నిలయంగా జగనన్న కాలనీలు

జిల్లాలో జగనన్న ఇళ్ల కాలనీలు సమస్యలకు నిలయాలుగా మారాయని బలరాం విమర్శించారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలనీల్లో ఎక్కడ చూసినా సమస్యలే కనిపిస్తున్నాయన్నారు. సరైన రోడ్లు, కరెంటు, తాగునీరు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లాలో చాలాచోట్ల కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పునాదిలోనే నిలిచిపోయాయన్నారు. ఒకవైపు నిర్మాణ వ్యయం పెరగడం, మరోవైపున సామగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోవడం ప్రధాన కారణమన్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి అందిస్తున్న నగదు సహాయం ఏ మాత్రమూ సరిపోవడం లేదన్నారు. దీనివల లబ్ధిదారులు ప్రయివేటు రుణ సంస్థలను ఆశ్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే నగదు సహాయాన్ని రూ.ఆరు లక్షలకు పెంచి, ప్రభుత్వమే ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అందించాలన్నారు. జిల్లాలో జగనన్న ఇల్లు మంజూరై వివిధ కారణాలతో నిలిచిపోయిన వాటిని ప్రభుత్వం, అధికారులు తక్షణం పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి హెచ్.బాబూరావు, కేతా గోపాలన్, బి.వాసుదేవరావు, కర్రి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎ.అజయకుమారి, గొర్ల రామకృష్ణ, ఎం.రామాంజనేయులు, ఎం.త్రిమూర్తులు, జవ్వాది శ్రీనివాస్, బి.జార్జి, కె.బాలరాజు, ఎస్.వెంకటేశ్వరరావు, కె.తవిటి నాయుడు, నాయకులు పుల్లారెడ్డి, కె.సోమరాజు, ఎస్.ఆశ్రీయ్య, ఇంజేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇది కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్

ప్రజాశక్తి - తణుకు రూరల్

మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. నిరుద్యోగాన్ని పోగొట్టేందుకు, పెరుగుతున్న ధరలను తగ్గించేందుకు, దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఈ బడ్జెట్ ఉపయోగపడదని తెలిపారు. కేవలం కార్పొరేటు, ప్రయివేటు పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న బడ్జెట్ అని దీన్ని ప్రజలందరూ తిరస్కరించాలని కోరారు. కార్మికులు, కార్మిక సంఘాలు కోరుతున్న డిమాండ్లు బడ్జెట్లో రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు లాభాలు, ప్రజలపై భారాలు మోపే బడ్జెట్‌గా ఉందని తెలిపారు. ఎపికి ఇచ్చిన హామీలు ఈ బడ్జెట్లో కానరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా ఉద్యోగ, కార్మిక, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్లో తగిన నిధులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న జరగనున్న చలో ఢిల్లీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వైద్యరంగానికి వైసిపి ప్రాధాన్యత

తాడేపల్లిగూడెంలో చిల్డ్రన్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభంలో డిప్యూటీ సిఎం కొట్టు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక 26వ వార్డులో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ అర్బన్ హెల్త్‌సెంటర్‌ను గురువారం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రాంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో రాష్ట్రంలో వైద్యరంగం నిర్వీర్యమైందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ వైద్యరంగానికి ప్రాణం పోశారన్నారు. విద్య, వైద్య రంగాల్లో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. నాడు-నేడులో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన నూతన భవనాలను నిర్మిస్తున్నారన్నారు. కరోనా వచ్చేనాటికి రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో కేవలం 2800 ఆక్సిజన్ బెడ్లు మాత్రమే ఉండేవని ప్రస్తుతం 33 వేలకు పెంచారని తెలిపారు. ప్రతీఆసుపత్రిలోనూ ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆస్పత్రులు మాత్రమే కాకుండా ప్రతిగ్రామంలోనూ వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటికే ఏలూరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటువుతోందని, పాలకొల్లు సమీపంలో మరోక ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాబోతుందన్నారు. వైద్యరంగంలో పెద్ద ఎత్తున వైద్యులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టారన్నారు. తాడేపల్లిగూడెంలో గతంలో 30 పడకలు ఉండే ఆసుపత్రిని నేడు 130 పడకలకు పెంచుకోవడంతో పాటు ఎఆర్‌టి సెంటర్లను ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. పట్టణంలో పేదలకు అర్బన్ హెల్త్ సెంటర్ల ద్వారా మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి మంత్రి సూచించారు. అర్బన్‌హెల్త్ సెంటర్లు ఎంత బాగా పనిచేస్తే అంత బాగా పేదలకు వైద్యసేవలు అందుతాయన్నారు. తాడేపల్లిగూడేనికి త్వరలోనే సూపర్ స్పెషాలిటీ చిల్డ్రన్స్ ఆసుపత్రి రాబోతుందని మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతానికి తిరుపతిలోనూ, ఉత్తరాంధ్రకు ఒకటి, సెంట్రల్ ఆంధ్రాకు సంబంధించి తాడేపల్లిగూడెంలో సూపర్ స్పెషాలిటీ చిల్డ్రన్స్ ఆసుపత్రి పెట్టేందుకు సిఎం జగన్ అంగీకరించారని తెలిపారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను తీసుకువెళ్లేలా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సిఎం జగన్ తీసుకువచ్చారన్నారు. తొలుత అర్బన్ సెంటర్‌ను అందులోని విభాగాలను ఉప ముఖ్యమంత్రి కొట్టు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బి.బాలస్వామి, పాల్గొన్నారు.

సృజనాత్మకతకు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

విద్య, వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు సృజనాత్మక శక్తి మరింత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. చింతలపాటి బాపిరాజు మెమోరియల్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను తొలిరోజు గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. వివిధ ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను జిల్లా కలెక్టరు అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అందుపుచ్చుకోవాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహద పడతాయన్నారు. విద్యార్థులు తమ మేధాశక్తిని పెంచుకోవడానికి, పోటీతత్వం పెరగడానికి మంచి అవకాశం కల్పించే చక్కని ఒక వేదిక అని తెలిపారు. ఇది విద్యార్థుల్లో ప్రేరణ కల్పిస్తుందన్నారు. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల అవగాహన, ఆలోచన అందరి పిల్లలకు కలుగుతుందన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, సమగ్ర శిక్ష ఎపిసి పి.శ్యామ్‌సుందర్, జిల్లా స్పోర్ట్స్ అధికారి పి.సురేంద్రబాబు, తహశీల్దార్ వై.రవికుమార్, ఎంపిడిఒ ఎస్ఎస్ రామచంద్ర ప్రభు, డిఎన్ఆర్ కాలేజీ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగ సాయి పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

రీసర్వే ఆధారంగా సరిహద్దుల నమోదు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కాళ్ల

రీ సర్వే ఆధారంగా ఆస్తుల సరిహద్దులు నమోదు ఉంటుందని భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు తెలిపారు. ప్రాతళ్లమెరక గ్రామంలో రీసర్వే కంట్రోల్ పాయింట్స్ ప్రక్రియను రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్‌డిఒ దాసి రాజు గురువారం పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 10న డ్రోన్ ప్లేయింగ్ కార్యక్రమం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో రీ సర్వే చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం అమల్లో భాగంగా రీసర్వే ప్రక్రియను నిర్వహిస్తోందన్నారు. సచివాలయ పరిధిలోని ఆస్తుల సరిహద్దులను పక్కాగా నమోదు చేసుకోవాలన్నారు. దీనివల్ల ఖాళీ స్థలాల వివరాలు, నిర్మాణ భవనాలు, ప్రభుత్వ స్థలాలు కచ్చితంగా తెలిసే వీలుంటుందన్నారు. ఈ తనిఖీలో తహశీల్దార్ టిఎ.కృష్ణారావు, ఆర్ఐ రాఘవరాజు, విఆర్ఒ ప్రశాంత్‌బాబు, సర్వేయర్లు పాల్గొన్నారు.



రీ సర్వే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ దాసిరాజు

సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

దాళ్వా సాగుకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంతుల వారీ విధానంలో శివారు పంట భూములకు సైతం సాగునీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వీరవాసరం, తోకలపూడి, కొణితివాడ, మత్స్యపురి గ్రామాలకు సంబంధించి వంతుల వారీ విధానంలో రైతులు ఇబ్బందులు పడకుండా ముందుగానే అధికారులు ఆ ప్రాంతాలకు వెళ్లి రైతులతో కలిసి పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలను వెంటనే దాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగును దృష్టిలో పెట్టుకొని ముందుగానే నీటి ఎద్దడి లేకుండా ముఖ్యమంత్రి ఏటా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సాగునీటి సమస్యలు తలెత్తితే రైతులు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ డిఇ కె.శ్రీనివాస్, ఎఇలు వినయ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమాన్ని విస్మరించిన వైసిపి

భీమవరం రూరల్: గిరిజనుల సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి సెల్ మాజీ డైరెక్టర్ నరహరి వరప్రసాద్, టిడిపి జిల్లా ఎస్‌టి సెల్ ఆధ్వర్యంలో పట్టణ టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో గిరిజన విద్యార్థుల విదేశీ ఉన్నతవిద్యకు ఎన్‌టిఆర్ విదేశీ విద్యాదీవెన పథకం అమలు చేశారని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఎస్‌టిలకు ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి పథకాలూ అమలు చేయడం లేదన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ గిరిజనుల స్థితిగతులను మార్చాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో సిఎం చంద్రబాబుకు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలని కోరారు. ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు శాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో గిరిజనుల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్న వైసిపి నాయకులను ఎదిరించిన గిరిజనులపై హత్యలు, దాడులు చేస్తున్నారని తెలిపారు. ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి బండి రాజేష్ మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎస్‌టి సెల్ నాయకులు చినుకుని విజయ, మానుపాటి నారాయణమ్మ, మద్దుల అంకాలు, జి.రాజేశ్వరి, రావుల కొండాలు, రమణబాబు, తిరుపతయ్య, బండి నాగరాజు, నాగరాజు, నాగశేషు పాల్గొన్నారు.

నవుడూరులో డ్రోన్ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - వీరవాసరం

వివాదాలులేని భూ రికార్డులు ఏర్పాటు చేసి నిజమైన భూ యజమానులను గుర్తించడమే రీసర్వే ముఖ్యోద్దేశమని తహశీల్దార్ సుందరాజు అన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా ప్రాథమికంగా చేసే డ్రోన్ సర్వేను గురువారం నవుడూరులో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచి నల్లిమిల్లి వేణుక ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సర్వేకు భూ యజమానులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ జెడ్‌పిటిసి మానుకొండ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన ఈ సర్వే చరిత్రాత్మక నిర్ణయమన్నారు. వంద సంవత్సరాల తరువాత చేపడుతున్న ఈ రీసర్వే భూ యజమానులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఈ సర్వే చేయడం వల్ల భూవివాదాలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు, కార్యదర్శి వాణీప్రసాద్, మండల సర్వేయర్ శైలజ, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ రోజ్‌వెల్ట్, విఆర్ఒలు పాల్గొన్నారు.



నవుడూరులో డ్రోన్ సర్వేను ప్రారంభించిన సర్పంచి వేణుక

నిబంధనలు పాటించకుంటే చర్యలు

ప్రజాశక్తి - కాళ్ల

మట్టి వ్యాపారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని తహశీల్దార్ టిఎ.కృష్ణారావు అన్నారు. ఏలూరు జిల్లా సున్నంపూడి నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న 10 ట్రాక్టర్లను జువ్వలపాలెం గ్రామం వద్ద ఎస్ఐ ఆర్.మల్లికార్జున రెడ్డి గురువారం సీజ్ చేశారు. అనంతరం మట్టి వ్యాపారులకు తహశీల్దార్ కృష్ణారావు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రజలకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ మట్టి తవ్వకాలు చేపట్టాలని సూచించారు. రోడ్లపై మట్టి పడకుండా ట్రాక్టర్‌పై బరకం కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : ఎస్‌పి

భీమవరం రూరల్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ తలకు భారం కాదని ప్రాణానికి రక్షణ కవచమని జిల్లాఎస్‌పి యు.రవిప్రకాష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఈనెల ఒకటో తేదీ నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకూ ప్రతీరోజు ఉదయం ఆరు గంటల నుండి రాత్రి 10 గంటల వరకూ హెల్మెట్‌ల మీద స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. దీనిలో భాగంగా గురువారం పట్టణంలో ప్రత్యేక డ్రై నిర్వహించమన్నారు.

కాళ్ల: వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ అన్నారు. జువ్వలపాలెంలో వాహదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడారు.

కళాశాలలో అన్ని విభాగాలు అభివృద్ధి చెందాలి

తిరుపతి ఐఐటి డైరెక్టర్ కెఎన్.సత్యనారాయణ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

నూతన విద్యా విధానంలో భాగంగా ఇంజినీరింగ్ కళాశాలలో అన్ని విభాగాలూ అభివృద్ధి చెందాలని తిరుపతి ఐఐటి డైరెక్టర్ డాక్టర్ కెఎన్.సత్యనారాయణ సూచించారు. గురువారం భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సృజన వాటికలో చిరుధాన్యాలతో చేస్తున్న పలు రకాల వంటకాలు, పురాతన కాలం నాటి వస్తువులను ఆయన పరిశీలించి అభినందించారు. దీంతోపాటు నూతనంగా ఎఐసిటిఇ సహకారంతో ఏర్పాటు చేసిన ఐడియా ల్యాబ్ టెక్నాలజీ సెంటర్ తదితర విభాగాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న అభివృద్ధిని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు ఐఐటి డైరెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమాజ అవసరాలు తీర్చే విధంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల తరుపున ఘనంగా సత్కరించారు.




సృజన వాటికలో పలు విభాగాలను పరిశీలిస్తున్న తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ

మావుళ్లమ్మ సన్నిధిలో హీరోయిన్ అవికా గౌర్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఉయ్యాల జంపాల ఫేం హీరోయిన్ అవికా గౌర్ మావుళ్లమ్మ అమ్మవారిని గురువారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. చిన్నారి పెళ్లికూతురు సీరియల్స్‌తో మంచి గుర్తింపు వచ్చిందని, ఉయ్యాల జంపాల మొదటి చిత్రంతో చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యాయని ఆమె తెలిపారు.



మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న హీరోయిన్ అవికా గౌర్



వరిధనంలో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

వరిధనం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మేడపాడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లో గర్భిణులు, బాలింతలు, మధుమేహం, రక్తపోటు, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి పి.ఎస్తేరురాణి, హెల్త్ అసిస్టెంట్ ఎన్.నాగరాజు, ఎఎన్ఎం శ్రీలక్ష్మి, దుర్గ భవాని, 104 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

వృద్ధులు, నిరాశ్రయులు, అనాథలకు సాయమందించడం మన బాధ్యతని క్లబ్ ఛైర్‌పర్సన్ లయన్ బోళ్ల రాము అన్నారు. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా క్లబ్ తరుపున పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో, లార్డ్స్ లైఫ్ చిల్డ్రన్స్ హోమ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డైమండ్స్ లయన్స్ క్లబ్ సభ్యులు, వశిష్ట లియో క్లబ్ సభ్యులు, పద్మసాయి గ్రూప్స్ సిబ్బంది పాల్గొన్నారు.

దానేశ్వరరావు కుటుంబానికి తాతాజీ పరామర్శ

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు మున్సిపల్ ఉద్యోగి జామాను దానేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను గురువారం డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ పరామర్శించారు. దానేశ్వరరావు చిన్న వయసులో ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన వెంట జామాను బుజ్జి, చెన్ను విజయ్, పెచ్చెట్టి కృష్ణాజీ, కాపిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జనసేన సాయం

ప్రజాశక్తి - తణుకు

తేతలి గ్రామానికి చెందిన వీరవల్లి సావిత్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి విడివాడ రామచంద్రరావు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల నగదు 25 కేజీల బియ్యం బస్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల వేణు, బిసి అధ్యక్షుడు పెన్మత్స కృష్ణంరాజు, సెక్రటరీ పసుపులేటి నరసింహస్వామి, పంతం నానాజీ, జన సైనికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఒ జయ దుర్గా మాధురి

పొలం ఆరబెట్టడంతో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి - పెనుమంట్ర

రైతులు సందేహాలుంటే వ్యవసాయాధికారులను, రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలని ఎఒ మద్దాల జయ దుర్గామాధురి అన్నారు. గురువారం సోమరాజు ఇల్లింద్రపర్రులో రైతు సత్తి లోకేశ్వరరెడ్డి పొలాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ప్రస్తుతం దాళ్వా నాట్లు పూర్తయి 15 నుంచి 30 రోజుల వ్యవధి అయ్యిందని తెలిపారు. అయితే అక్కడక్కడా ఎంటియు 1121 రకం వరి దుబ్బులు చనిపోతున్నట్లు చెప్పారు. రైతులు కంగారు పడొద్దని తెలిపారు. ఇది బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు సంబంధించినదని తెలిపారు. ఈ తెగులు వస్తే వెంటనే పొలంలో నీటిని బయటకు తీసేసి ఆరబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వి.సూర్యనారాయణ, కొవ్వూరి భాస్కర రెడ్డి, సత్తి వీరెడ్డి, కృష్ణారెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పాఠశాలకు బహూకరించిన సామగ్రితో పూర్వ విద్యార్థులు

పాఠశాలల బలోపేతానికి సహకారం అవసరం

పాలకోడేరు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో అందరి సహకారం అవసరమని పలువురు వక్తలు తెలిపారు. పాలకోడేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ.50 వేల విలువ చేసే మైక్‌సెట్, ఇన్వెర్టర్లను గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.మహేష్‌బాబు మాట్లాడుతూ పాఠశాల అవసరాలను తెలుసుకుని వాటిని సమకూర్చిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.శ్రీనివాసు, పిల్లి శ్రీనివాసు, ఎం.వీరాస్వామి, పి.గాయత్రి, జి.వెంకటలక్ష్మి, కళ్యాణ్, నరసింహమూర్తి, నాగలక్ష్మి, ఉదయ్ కిరణ్, రేవతి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నేరాలు.. ఘోరాలు..

ఉండి: వైద్యం చేయించుకోలేక ఆర్థిక స్థోమత లేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉండి మండలం పెదపుల్లేరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదపూడి గ్రామానికి చెందిన దొంగ శ్రీను (52) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేక గడ్డి మందు తాగి గురువారం మధ్యాహ్నం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని కుమారుడు దొంగ సునీల్ భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షించి శ్రీను మృతి చెందాడని చెప్పారు. సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ గంగాధర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి ముఠా అరెస్ట్

తణుకు: గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్న నలుగురు ముఠా సభ్యులను పట్టణ పోలీసులు బుధవారం రాత్రి అరెస్ట్ చేశారు. పట్టణ సిఐ ముత్యాల సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తణుకు పట్టణానికి చెందిన షేక్ కమల్, అతని కుమారుడు షేక్ ఇబ్రహీం, రేలంగి గ్రామానికి చెందిన కర్రీ రాంబాబు కోడెల సాయి ప్రసాద్ గంజాయి అమ్ముతుండగా సిఐ సిబ్బందితో కలిసి అజరం కాలనీ రోడ్ టిడ్కో గృహాల దగ్గర్లో పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

బుల్లెయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు

ప్రజాశక్తి - యలమంచిలి

సిపిఎం సీనియర్ నాయకులు, పేదల డాక్టర్ గుంపర్రు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి అంతర్వేది బుల్లెయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు అన్నారు. గురువారం గుంపర్రు గ్రామంలో బుల్లెయ్య 20వ వర్ధంతి స్థానిక బుల్లెయ్య కాంప్లెక్స్ వద్ద జరిగింది. ఈ సభకు పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యవక్తగా పాల్గొన్న కౌరు పెద్దిరాజు మాట్లాడుతూ బుల్లెయ్య గ్రామంలో పేదల వైద్యుడిగా ఉంటూ తన జీవిత చమరాంకం వరకూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అటువంటి నాయకుడిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా బుల్లెయ్య స్మారక స్తూపం వద్ద సీనియర్ నాయకులు వలవల శ్రీరామ్మూర్తి, కేతా సూర్యారావు జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాతిరెడ్డి జార్జి, సీనియర్ నాయకులు కొల్లా వెంకటరత్నం, మాసవరపు సుబ్బారావు, పల్లి జార్జిబాబు, జి.శ్రీనివాస్, అంబటి రంగనాయకులు, యడ్ల మోహన్‌రావు, కొప్పిశెట్టి సత్యనారాయణ, బాతిరెడ్డి సుగుణ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కౌరు పెద్దిరాజు

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎ.వీరయ్యచౌదరి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణాన్ని నిలపడమేనని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఒకరు దానం చేసిన రక్తం ముగ్గురి ప్రాణాలను నిలుపుతుందన్నారు. అనంతరం రక్త దానం చేసిన ఆర్‌టిసి ఉద్యోగులను ఆయన అభినందించారు. సుమారు 60 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి పర్సనల్ ఆఫీసర్ ఎల్.గీతావాణి, భీమవరం డిపో మేనేజర్ ఎస్.గిరిధర్‌కుమార్, తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న ఆర్‌టిసి సిబ్బంది

పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

దిగమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కుంచే బాబ్జీ రూ.9 వేల విలువైన పోర్టబుల్ మైక్ సెట్ ప్రధానోపాధ్యాయుడు షేక్ పీర్ సాహెబ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్.వీరాస్వామి, గొల్ల మందలరాజు, వి.రాజేశ్వరి, వి.పద్మావతి పాల్గొన్నారు.

టిడ్కో గృహాల్లో సౌకర్యాల కోసం పోరాడతా : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో టిడ్కో ఇళ్లల్లో కనీస సౌకర్యాల కోసం పోరాడతానని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు చెప్పారు. గురువారం టిడ్కో గృహాల వద్ద వివిధ గృహ ప్రవేశాల్లో ఎంఎల్ఎ పాల్గొని మాట్లాడారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అండగా ఉంటామని తెలిపారు. ఆఖరి ఇంటివాడు ఇంట్లో ప్రవేశించే వరకూ పోరాడతానని తెలిపారు. సదుపాయాల కోసం కృషి చేస్తానని తెలిపారు. మరో ఏడాదిలో ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం వస్తుందని, అప్పుడు టిడ్కో గృహాల సముదాయాన్ని మోడల్ నగరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్, ప్రసాదరాజు పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. అనంతరం చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, మరో పక్క పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో ఇప్పటివరకూ 99 శాతానికి పైగానే హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. భీమవరం నియోజకవర్గంలో ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ ప్రజల కోసం శక్తివంచన లేకుండా పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఎఎస్.రాజు, కావలి నాని పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి కృషి అభినందనీయం

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - మొగల్తూరు

చర్చి నిర్మాణానికి సంఘస్తులు ఐక్యంగా కృషి చేయడం అభినందనీయమని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం మొగల్తూరులోని గోడవారిపేటలో నూతన చర్చి నిర్మాణ సేనేడ్ అధ్యక్షుడు ఆనందబాబు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘస్తులు క్రైస్తవ ఆరాధనలో జీవిస్తూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ, సర్పంచి పడవల మేరి సత్యనారాయణ పాల్గొన్నారు.

7న బార్ కౌన్సిల్ ఆధ్వర్యాన సెమినార్

ప్రజాశక్తి - నర్సాపురం

శనివారం బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరగనున్న సెమినార్‌ను విజయవంతం చేయాలని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామన బాల సత్యనారాయణ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైన్ కళాశాల పీజీ సెమినార్ హాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. క్రిమినర్ల లా అండర్ ఆర్టికల్ 20, న్యాయవాద వృత్తి ప్రమాణాలు, సివిల్ ప్రొసీజర్ కోడ్ అంశాలపై జరగనుందన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు చీకటి మానవేంద్రనాథ్ రాయ్, నినాలా జయసూర్య, సుబ్బారెడ్డి సత్తి ముఖ్య వక్తలుగా పాల్గొంటున్నారన్నారు.

భాస్వని ట్రస్టు సేవలు భేష్

ప్రజాశక్తి - కాళ్ల

దొడ్డనపూడిలో భాస్వని ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు భేష్ అని 10వ వార్డు సభ్యులు కుంకుళ్ల శ్రీనివాస్ అన్నారు. దొడ్డనపూడిలో భాస్వని ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, సర్పంచి కొల్లి సుబ్బారావు గురువారం పేద ప్రజలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వం నుంచి పింఛను పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ కొందరు పింఛన్ పొందలేకపోతున్నారన్నారు. పేదల ఆర్థిక పరిస్థితిని గమనించిన గ్రామ సర్పంచి కొల్లి సుబ్బారావు సేవాదృక్పథంతో రెండు సంవత్సరాల నుంచి ట్రస్టు ద్వారా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా 30 మందికి పింఛన్లు చేస్తున్నామని సర్పంచి వివరించారు. ఇటీవల నడుముకి శస్త్ర చికిత్స చేయించుకున్న కొల్లి పెద్దిరాజుకు, అనారోగ్యంతో బాధపడుతున్న మరో మహిళకు రూ.వెయ్యి చొప్పున ట్రస్ట్ ద్వారా అందజేశామన్నారు.



పేదలకు పింఛన్ పంపిణీ చేస్తున్న సర్పంచి కొల్లి సుబ్బారావు

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - ఆకివీడు

గురువారం పట్టణంలో హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించని మోటార్ సైకిల్ ప్రయాణికులకు దీనిపై అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ప్రమాదాలు 65 శాతం మోటార్ సైకిళ్లకే జరుగుతున్నాయని ఎస్ఐ రాజారెడ్డి చెప్పారు. వారిలో 75 శాతం మంది హెల్మెట్ లేకపోవడం ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు.

పెనుగొండ : వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని ఎస్ఐ రమేష్ తెలిపారు. సిద్ధాంతం సెంటర్లో వాహనదారులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉండి : ఉరుకులు పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు లేదని ఎస్ఐ కె.గంగాధర్‌రావు అన్నారు. గురువారం సాయంత్రం చెరుకువాడ గ్రామంలో వాహన చోదకులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనం నడిపే సమయంలో హెల్మెట్ వాడాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు కోల్పోయి కుటుంబం రోడ్డున పడాల్సి వస్తుందన్నారు. హెల్మెట్ వాడకంపై విస్తృత స్థాయిలో ప్రచారం జరుగుతున్నప్పటికీ వాహన చోదకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇకపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



పెనుగొండ : వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

వార్డుల్లో పారిశుధ్యం పరిశీలన

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలోని 21, 22, 28, 29 వార్డుల్లో శానిటేషన్, డోర్ టు డోర్ చెత్త సేకరణ విధానాన్ని పర్యవేక్షించి ఆయా సచివాలయాల వార్డు శానిటేషన్ సెక్రటరీలకు, శానీటరీ మేస్త్రీలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానీటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, హెల్త్ అసిస్టెంట్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.